నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY , NOVEMBER 3, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12







వేల్పూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు.. అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్ , సభావేదికపై డ్యాన్స్ చేస్తున్న మంత్రి వేముల, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



# ఆలోచించి ఓటెయ్యాలె..

## తమాషాకు ఓటేస్తే భవిష్యత్తు ఉల్టాపల్టా

- కాంగ్రెస్‌కు అవకాశమిస్తే మళ్లీ అవే కష్టాలు
- ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్
- వేల్పూర్‌కు పోటెత్తిన జన సునామీ
- ప్రజలను చూసి ముచ్చట పడిన ముఖ్యమంత్రి
- ప్రశాంత్‌రెడ్డి గెలుపు ఖాయమైందన్న బీఆర్ఎస్ అధినేత
- వచ్చే ప్రభుత్వంలో పెద్ద మనిషిగానే కొనసాగుతాడని ప్రకటన
- సభ సక్సెస్.. బీఆర్ఎస్‌లో జోష్

లోపలి పేజీల్లో

**కాంగ్రెస్ పార్టీకి** 11సార్లు ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించేందుకు అవకాశమిస్తే 55 ఏండ్ల పాటు ప్రజలను పీల్చుకుని తిన్నారని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. వారిని నమ్ముకుంటే కారు చీకట్లు, పాము కాట్లు, కరెంట్ షాకులు తప్పవని హెచ్చరించారు. వేల్పూర్ ఎక్స్ రోడ్‌లో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. వేల్పూర్‌కు వెల్లువెత్తిన జన సంద్రాన్ని చూసి ముఖ్యమంత్రి ముగ్ధులయ్యారు. మిమ్మల్ని చూస్తేనే ప్రశాంత్‌రెడ్డి విజయం ఖాయమైనట్లు అర్థమైందన్నారు. ప్రశాంత్‌రెడ్డికి ముందు బాల్కొండలో ఏం జరిగింది. ప్రశాంత్‌రెడ్డి కాలంలో ఏం జరిగిందో చర్చ చేసి, ఆలోచన చేసి ఓటెయ్యాలని కోరారు.

– నిజామాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) / కమ్మర్‌పల్లి

### ఓటు వజ్రాయుధం

'ఓటు అనేది విలువైన వజ్రాయుధం. ఉల్టా వినియోగిస్తే ఐదేండ్ల భవిష్యత్తును కిందమీదికి జేస్తుంది. ఓటు మన కిస్మత్‌ను మారుస్తుంది. తమాషాకు ఓటెయ్యేద్దు. ఎవరికి వారు చర్చ చేసి నిర్ణయానికి రావాలె. చర్చ జరిగి ఓటేసే కాలం వచ్చిన్నాడు గ్యారెంటీగా ప్రజలు గెలుస్తారు. ప్రజలు గెలిస్తేనే ప్రజాస్వామ్యంలో నిజమైన గెలుపు'

**- సీఎం కేసీఆర్**



ఆర్మూర్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

## నేడు ఆర్మూర్‌కు గులాబీ దళపతి

- వివరాలు 3లో..